ChimataMusic.com

# నడిచే ఓ అందమా.. పరుగే నీ పందెమా??

**చిత్రం: సమాజానికి సవాల్ (1979)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

నడిచే ఓ అందమా..

పరుగే నీ పందెమా??

పండగంటి పడుచువాణ్ణి, ఎండకంటి చూపువాణ్ణి..

అంటుకోవు, జంటకావు పంతమా??

నడిచే ఓ అందమా..

నడకే నా అందము..

పరుగే నీ కోసము..

మల్లెపూల మనసుదాన్ని, వెన్నెలంటి చిన్నదాన్ని..

అంటుకుంటె అంతులేని తాపము!!

నడకే నా అందము..

**చరణం 1:**

నీ అడుగుల్లో హంసధ్వని రాగమున్నది..
అది నీకు నాకు ఏకతాళమైనది..

నీ పలుకుల్లో పడుచుదనం పల్లవైనది..
అది నాలో నీలో వలపు వెల్లువైనది..

చూపుల సుడిబడి.. అడుగులు తడబడి..
చూపుల సుడిబడి.. అడుగులు తడబడి..
మనసులు ముడిపడితే అందము.. రాగ బంధము

నడిచే ఓ అందమా.. హ హా..
నడకే నా అందము..

**చరణం 2:**

నీ పిలుపుల్లో అష్టపదుల వలపులున్నవి..
నవమోహన వేణువులై అవి పలుకుతున్నవి..

నీ చూపులలో వెన్నెల మునిమాపులున్నవి..
అవి ఎండలలో విరిమల్లెల దండలైనవి..

అడుగులు దూరమై.. ఎడదలు చేరువై..
అడుగులు దూరమై.. ఎడదలు చేరువై..
వయసులు గుడికడితే అందము.. ప్రేమ బంధము..

నడిచే ఓ అందమా.. అ అ ఆ అ..
పరుగే నీ పందెమా??

**పండగంటి పడుచువాణ్ణి, ఎండకంటి చూపువాణ్ణి..**

**అంటుకోవు, జంటకావు పంతమా??**

**నడకే నా అందము..**

**పరుగే నీ కోసము..**

**మల్లెపూల మనసుదాన్ని, వెన్నెలంటి చిన్నదాన్ని..**

**అంటుకుంటె అంతులేని తాపము!!**

**నడిచే ఓ అందమా..**

**నడకే నా అందము..**